బయాలజీ

కిరణజన్య సంయోగక్రియ

1. కిరణజన్య సంయోగక్రియలో పత్రహరిత రేణువు _____చెందుతుంది.
2. కాంతి చర్యల తుది ఉత్పత్తులు_____,_____.
3. కిరణజన్య సంయోగక్రియలో పరిశోధనకుగాను _____కు నోబెల్ బహుమతి లభించింది.
4. కిరణజన్య సంయోగ క్రియలో మొదటి సారి స్థిరంగా ఏర్పడిన పదార్థం _____.
5. ఎలక్ట్రాన్ గ్రహీతకు ఒక ఉదాహరణ_____.
6. ఆకులో పై భాగంలో ఉన్న కణాల పేరు_____.
7. ఆవర్ణికలోని థైలకాయిడ్ దొంతరలను_____ అంటారు.
8. కాంతి మీద ఆధారపడే జీవరసాయన చర్య _____.
9. కార్బోహైడ్రేట్స్‌లో ఉండేశక్తిని విడుదల చేసే క్రియ _____.
10. మెల్విన్, కాల్విన్‌లు_____లో పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందారు.
11. ఆకులోని _____ లో కిరణజన్య సంయోగక్రియ జరుగుతుంది.
12. వాతావరణంలోకి ఆక్సిజన్‌ను అందించే జీవక్రియ _____.
13. ఆకుపచ్చ వర్ణద్రవ్యం _____.
14. నిష్కాంతి చర్యలో ఏర్పడే అంత్య పదార్థం_____.
15. పత్రరంధ్రానికి ఇరువైపులా ఉండే కణాలు_____.
16. నిష్కాంతి చర్యలో కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించిన తర్వాత ఏర్పడే మొదటి పదార్థం _____.
17. కిరణజన్య సంయోగక్రియకు తోడ్పడే బాహ్యకారకాలు _____.
18. కిరణజన్య సంయోగక్రియకు తోడ్పడే అంతరకారకాలు _____.
19. నిష్కాంతి చర్యలో క్షయకరణం చెందేది _____.
20. నిష్కాంతి చర్యలో కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహించేది _____.
21. గాలిలో కార్బన్‌డైఆక్సైడ్ శాతం సుమారు _____.
22. ఆకుపచ్చని మొక్కలలో కిరణజన్య సంయోగక్రియను పరీక్షించే సమయం _____.
23. _____ వల్ల హరిత రేణువులు ఆకుపచ్చగా ఉంటాయి.
24. ఆహారాన్ని వాటంతట అవే తయారు చేసుకొనే వాటిని _____ అంటారు.
25. కార్బన్‌డైఆక్సైడ్ స్థాపనలో జరిగే చర్యల వలయాన్ని _____అంటారు.
26. _____ జీవుల జాతిని శాశ్వతంగా ఉంచేందుకు దోహదపడుతుంది.
27. ప్రోటీన్ల తయారీకి కావాల్సిన ముఖ్యమైన పదార్థాలు _____.

28. కంటికి కనిపించే కాంతి తరంగధైర్ఘ్యం_____.

29. కాంతి కిరణాలలో ఉండే శక్తిని_____అంటారు.

30. కాంతి రేణువులను_____అంటారు.

31. ఆకుపచ్చ కాంతి పత్రహరిత వర్ణద్రవ్యంతో _____ చెందుతుంది.

32. నీటిలో మునిగి ఉన్న మొక్కలలో కార్బన్‌డైఆక్సైడ్ _____ ద్వారా విసరణ చెందుతుంది.

33. పిండి పదార్థం ఉన్నట్లు తెలిపే పరీక్షలో ఉపయోగించే పరీక్షకం _____.

34. వాయువు మార్పిడి, నీటి ఆవిరిని ఆకుల నుంచి నియంత్రించేవి_____.

35. _____ త్వచముల దొంతరలను గ్రానా అంటారు.

జవాబులు

1. ఆక్సీకరణం; 2. ATP, NADPH; 3. మెల్విన్, కాల్విన్; 4. ఫాస్ఫోగ్లిజరిక్ ఆమ్లం (PGA); 5. NAD/NADP/సైటోక్రోమ్; 6. పై బాహ్యచర్మం; 7. గ్రానా; 8. కిరణజన్య సంయోగ క్రియ;9. శ్వాసక్రియ; 10. కార్బన స్థాపన; 11.హరిత రేణువులలో; 12. కిరణజన్య సంయోగ క్రియ; 13. పత్రహరితం (క్లోరోఫిల్); 14. గ్లూకోజ్; 15. రక్షక కణాలు; 16. ఫాస్పో గ్లిజరిక్ ఆమ్లం (PGA); 17. కాంతి, CO_2; 18. నీరు, పత్రహరితం; 19. కార్బన్‌డై ఆక్సైడ్; 20. రిబ్యులోజ్1–5,డై ఫాస్ఫేట్; 21. 0.03 శాతం; 22.మొక్కను 2–3గంటలు సూర్యకాంతిలో ఉంచిన తర్వాత; 23. పత్రహరితం; 24. స్వయంపోషకాలు; 25. కాల్విన్ వలయం. 26. ప్రత్యుత్పత్తి; 27. అమినోఆమ్లాలు; 28.400-700nm; 29. క్వాంటమ్ శక్తి; 30. ఫోటాన్‌లు; 31. పరావర్తనం; 32. పత్ర రంధ్రాలు; 33. అయోడిన్, 34. పత్ర రంధ్రాలు, 35. థైలకాయిడ్